క్లుప్తంగా

విద్యుత్ అంతరాయాల నివారణ

సాక్షి ఎఫెక్ట్..



చెట్లు తొలగిస్తున్న జేసీబీ

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ కోతలు అనే శీర్షికన ఈ నెల 29న సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. ఆదివారం ఏఈ రవీందర్ సిబ్బందితో ఖిలాషాపూర్ టౌన్ ఫీడర్‌లో బ్రేక్‌డౌన్ కాకుండా లైన్ కింద ఉన్న చెట్లను యంత్రాలతో తొలగించారు. లూజు వైర్లను సరిచేసి, విద్యుత్ అంతరాయం కలిగే చోట్ల మరమ్మతులు చేయించారు. అదే విధంగా ఖిలాషాపూర్‌లో సబ్‌స్టేషన్ పరిధిలోని ఫీడర్ల లైన్‌లను పరిశీలించి తగు చర్యలు చేపట్టారు.

ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా చైర్మన్‌కు సన్మానం



చిల్పూరు: శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన పొగాకుల విష్ణువర్ధన్ గౌడ్.. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సీ) జిల్లా చైర్మన్‌గా ఎన్నికయ్యారు. చైర్మన్ హోదాలో ఆదివారం గ్రామానికి రాగా గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడారు. నాయకులు రంగు రమేష్, కొయ్యడ రాందాసు, పొగాకుల ఎల్లయ్య, కొయ్యడ వెంకటనర్సు, తండ వెంకటేశ్వర్లు, నాగపురి చంద్రయ్య, తార సత్తయ్య, వంగ శివ, చంద్రమౌళి, కొయ్యడ శ్రీనివాస్ ఉన్నారు.

జర్నలిస్ట్ స్వేచ్ఛ మృతి తీరని లోటు

చిల్పూరు: జర్నలిస్టు స్వేచ్ఛ మృతి సమాజానికి తీరని లోటని సాంస్కృతిక విభాగం నాయకురాలు ఎడవెల్లి విజయ అన్నారు. మల్కాపూర్ గ్రామంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా జర్నలిజంలో ఒక శిఖరంలా ఎదిగి, ఎన్నో కష్టాలను భరించిందన్నారు. సమాజంలో అన్యాయానికి గురైన ఆడపిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చి ధైర్యాన్ని నింపిన స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుందంటే నమ్మలేకపోతున్నామని పేర్కొన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

పీరీల ముస్తాబు



చిల్పూరు: మొహరం ఉత్సవాలకు పల్లగుట్టలో పీరీలు ముస్తాబు అయ్యాయి. జూలై 2వ తేదీ నుంచి పీరీల ఊరేగింపు ఉంటుందని ముస్లిం నాయకుడు మహ్మద్ రఫీ తెలిపారు.

సంక్షేమ పథకాల అమలుకు సీఎం కృషి

బచ్చన్నపేట: ఎన్నికల మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీలను సంక్షేమ పథకాలను అమలుచేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని జిల్లా మీడియా కన్వీనర్ చల్ల ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రారంభించి, విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. బీసీకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించడంతో ప్రజా ప్రభుత్వంగా ముందుకు సాగుతుందని తెలిపారు.

'పత్తిచేను దున్నిన వారిపై చర్య తీసుకోవాలి'

చిల్పూరు: దౌర్జన్యంగా పత్తి చేను దున్నడంతోపాటు స్టాటరు, పైపులు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఓ వ్యక్తి ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన బాధితుడు ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులో 186, 87 సర్వే నంబర్లలో తనక భార్య అండాలు పేర 2.30 ఎకరాల భూమి ఉంది. 30 ఏళ్ల క్రితమే పాలివాడైన సాదం రాజగొల్లతో పంపకాలు చేసుకున్నారు. ఇటీవల పానాది బాట విషయంలో గొడవపడుతుండగా అందుకు అంగీకరించకపోవడంతో విషం కలిపిన ధాన్యం గింజలు పోసి మాకు చెందిన 20 నాటుకోళ్ల మృతికి కారణమయ్యారు. మా వ్యవసాయ బావికి ఉన్న సర్వీసు వైరు, స్టాటర్లను పెట్రోలు పోసి తగలబెట్టారు. దీంతో గ్రామ పెద్ద మనుషులను సంప్రదించినా మారకపోగా.. దారి ఇచ్చేవరకు ఇలాగే చేస్తానని హెచ్చరిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపాడు. దీనికి అంతటికి కారణం అధికార పార్టీకి చెందిన సాదం రాజేందర్ అని వీరందరిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు. ఇదే విషయమై స్థానిక ఎస్సైని వివరణ కోరగా.. ఫిర్యాదు అందిన విషయం వాస్తమేనని.. విచారణ చేపడతామని తెలిపారు.

నిరుపయోగంగా బస్టాండ్

- సంచారజాతులకు నిలయంగా మారిన ప్రయాణ ప్రాంగణం
- జఫర్‌గఢ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు



జఫర్‌గఢ్ బస్టాండ్‌లో నివాసం ఉంటున్న సంచార జాతులు

జఫర్‌గఢ్: మండల కేంద్రమైన జఫర్‌గఢ్‌లో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ సంచార జాతులకు నిలయంగా మారింది. ఎన్నో ఏళ్ల కిందట ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులకు ఉపయోగపడకుండా పోయింది. ప్రారంభ సమయంలోనే కొద్దిరోజులపాటు బస్సు సర్వీసులు, ప్రయాణికులు బస్టాండ్ నుంచి ప్రయాణం సాగించినప్పటికీ ఆ తర్వాత ప్రయాణికులు బస్టాండ్ లోపలికి రావడం మానేశారు. దీంతో బస్సులు కూడా అటువైపు రాలేదు. గాంధీ సెంటర్, అంబేడ్కర్ సెంటర్ నుంచే ప్రయాణికులు స్టేషన్‌ఘన్‌పూర్, హనుమకొండ, వరంగల్, వర్ధన్నపేట తదితర ప్రాంతాలకు ప్రయాణం సాగిస్తుండడంతో బస్సులు ఇదే సెంటర్ల నుంచి ప్రయాణికులకు ఎక్కించుకోవడంతో బస్టాండ్ నిరుపయోగంగా మారింది. ఈ బస్టాండ్‌ను ఆర్టీసీ అధికారులు కూడా ఏమాత్రం పట్టించుకోకపోవడంతో బస్టాండ్ శిథిలావస్థకు చేరడంతోపాటు సంచార జాతులకు ఆవాసంగా మారింది. పైగా బస్టాండ్ చుట్టూ పరిసరాలు కూడా అపరిశుభ్రంగా మారిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

- డీసీసీ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

నర్మెట: కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధికి నోచుకున్నాయని, ఇందిరమ్మ రాజ్యం రాహుల్ గాంధీతోనే సాధ్యమని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సూచనలతో మండలకేంద్రంలోని బీసీ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆదివారం పార్టీ శ్రేణులతో కలసి ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఎన్నికల హామీలను అమలు చేస్తూ బడుగు బలహీణ వర్గాల అభివృద్ధి కోసం కృషిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదర్శవంతమైన పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కన్నెబోయిన రామకృష్ణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, కొన్నె అంజయ్య, తీగుళ్ళ భూపతిరెడ్డి, శివరాత్రి మహేష్, బోయిని ఐలయ్య, మూల కరుణాకర్, కొండ బాలయ్య, బత్తుల కిష్టయ్య, దేవరకొండ మల్లేశం పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

చిల్పూరు: కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన దామెర ఐలయ్య (72) చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎస్సై నవీన్‌కుమార్ కథనం ప్రకారం.. భూవివాదంతోపాటు అనారోగ్యంతో ఉన్న ఐలయ్య మనస్తాపానికి గురై మూడు రోజుల క్రితం క్రిమిసంహారక మందు తాగాడు. కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా.. ఆదివారం మృతి చెందాడు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఆర్య



వైద్యశిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ ఆర్య

దేవరుప్పుల : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ ఆర్య సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని హైస్కూల్‌లో లయన్స్‌క్లబ్ జనగామ కింగ్స్, సూర్య దేవరుప్పుల సంయుక్తంగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు గోలి చిన్న ఉప్పల్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఆకాంక్షతో క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్యం, విద్య వంటి సమాజ హిత కార్యక్రమాలు చేపడుతున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సుమారు 300మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ మాజీ గవర్నర్ కుందూరి వెంకట్‌రెడ్డి, ఎస్‌వీడీజీ హరికిషన్‌రెడ్డి, శిబిరం చైర్మన్ మర్రి పట్టాభిరామిరెడి, కో చైర్మన్ నర్సింహ్మారెడ్డి, క్లబ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు ఉప్పల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కోశాధికారి రామచంద్రారెడ్డి, క్లబ్ సభ్యులు దుగ్గింపుడి కిరణ్‌కుమార్‌రెడ్డి, పెద్ద ఉప్పల్‌రెడ్డి, వైద్యులు రాకేష్, ప్రీతిదయాల్, రంజిత్‌కుమార్, సృజన, సతీష్, కనకరాజు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేసిన పనులకే మళ్లీ శంకుస్థాపనలా..?

- పసునూరి నవీన్



సమావేశంలో మాట్లాడుతున్న పసునూరి నవీన్

పాలకుర్తి టౌన్: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన పనులకే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ నాయకులు మళ్లీ శంకుస్థాపనలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ఆరోపించారు. మండల కేంద్రలంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డితో కలిసి ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 09 అక్టోబర్ 2023న పాలకుర్తిలో 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం కోసం రూ.17,50 కోట్లు వ్యయంతో శంకుస్థాపన చేయగా.. దానినే మళ్లీ సోమవారం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో శంకుస్థాపన చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాలకుర్తిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రారంభించిన బమ్మెర పోతన మందిరం, ఆడిటోరియం, పాలకుర్తి శ్రీసోమేశ్వర ఆలయం, సోమనాథ కళాపీఠం పనులను పూర్తి చేసి ఎమ్మెల్యే, ఇన్‌చార్జి మంత్రి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు కారుపోతుల వేణు,మాచర్ల ఎల్లయ్య, పాము శ్రీను, కడుదుల కరుణాకర్‌రెడ్డి, కతారి పాపారావు, మాటూరి యాకయ్య, కత్తి సైదులు, కోల నారాయణ, లాకావత్ వెంకట్, సురేష్, గాదెపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్: ఆర్యవైశ్య మహాసభ స్టేషన్‌ఘన్‌పూర్ మండల నూతన అధ్యక్షుడిగా మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన ఆకుల రవీందర్ గుప్తా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ పర్యవేక్షణలో శివునిపల్లి ఆర్యవైశ్య భవన్‌లో మహాసభ మండల అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. మహాసభ జిల్లా కోశాధికారి బెజగం భిక్షపతి, మహిళా జిల్లా అధ్యక్షురాలు మాధంశెట్టి వరూధిని ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రవీందర్‌ను సంఘం బాధ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నర్సింహులు, నాగబండి సంతోష్, జిల్లా రాములు, ఆంజనేయులు, జయప్రకాశ్, సత్యనారాయణ, కందిమల్ల కృష్ణమూర్తి, శంకర్, మధు, మహేందర్, రమేష్, గోపాల్, భాను పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ కమిటీ..

తరిగొప్పుల: మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు విజయ్‌కుమార్, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పోలోజు రాజేష్, ఉపాధ్యక్షుడిగా పబ్బోజు రాంబ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శిగా బైరి సాయికుమార్, కోశాధికారిగా మ్యాకల మహేష్, సహాయ కార్యదర్శిగా బెజ్జరబోయిన అరవింద్, కార్యవర్గ సభ్యులుగా తాటకొండ మధు, నూనె రమేష్, సాంబారి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకర్, చిల్పూర్ మండల అధ్యక్షుడు కుమార్, సాంటెక్క కుమార్, ప్రసాద్, శ్రావణ్, కిషన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నాయకుల పరామర్శ.. ఓదార్పు

జిల్లా వ్యాప్తంగా వివిధ ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలు, వేర్వేరు కారణాలతో కుటుంబ సభ్యులు మృతిచెందగా బాధితులను పలువురు నాయకులు ఆదివారం పరామర్శించారు. వారితోపాటు కాలుకు గాయంతో చికిత్స పొందిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. – సాక్షి నెట్‌వర్క్



జనగామ: ఎమ్మెల్యే పల్లాను పరామర్శిస్తున్న నాయకులు



నివాళులర్పించిన మాజీ మంత్రి దయాకర్‌రావు



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

ఊరిస్తున్న మబ్బులు



చిల్పూరు: బిందెలతో నీరు తెచ్చి ఒక్కో మొక్కకు పోస్తున్న కుటుంబం

- ఎండుతున్న పత్తి మొక్కలు
- బిందెలతో మొక్కలకు నీరు పోస్తున్న రైతులు
- గ్రామాల్లో వర్షాలు కురవాలని కప్పతల్లి ఆటలు



పాలకుర్తి టౌన్: ఈరవెన్నులో..



నర్మెట: గ్రామ దేవతలకు జలాభిషేకం చేసేందుకు నీటి బిందెలతో వెళ్తున్న మహిళలు



దేవరుప్పుల: కడవెండిలో కప్పతల్లి ఆట ఆడుతున్న చిన్నారులు

ముందు మురిపించిన తొలకరి జల్లులు రైతన్నల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ముందస్తుగా కురిసిన చిరుజల్లులతో దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులు పత్తి విత్తనాలు విత్తారు. జిల్లాలో సుమారుగా 80 శాతం రైతులు పత్తి సాగు చేశారు. ప్రస్తుతం మొలకెత్తిన పంటలో గొర్రు, గుటుంక తోలుతూ కూలీలతో కలుపును తొలగిస్తున్నారు. అయితే సంవృద్ధిగా వర్షాలు కురవకపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే విత్తనాలు, దుక్కులు చేయడానికి, కూలీలకు పెట్టుబడి పెట్టామని, వర్షాలు లేకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. చిల్పూరుకు చెందిన ఎడ్ల బాలరాజు అనే రైతు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం పత్తి మొక్కలకు బిందెలతో నీరు పోసి మొక్కలను రక్షించుకునే ప్రయత్నం చేశారు. అలాగే నర్మెట, రఘునాథపల్లి, పాలకుర్తి, తదితర గ్రామాల్లో వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం, కప్పతల్లి ఆట ఆడారు.

– సాక్షి, నెట్‌వర్క్

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



మాట్లాడుతున్న సురేష్‌నాయక్

కొడకండ్ల: త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని సత్తా చాటాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్ కోరారు. ఆదివారం మండలంలోని రామేశ్వరంలో నిర్వహించిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమష్టిగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు హేమాని, రాములు, శ్రీనివాస్, రాము, సుమన్, సత్యనారాయణ, కిరణ్, హరిచందర్, మహేష్, ఉపేందర్, నాగసోములు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్య ధోరణి వీడి రైతులను ఆదుకోవాలి

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు, కుంటల్లో నీరు అడుగంటిపోయిందని అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్య ధోరణి వీడి రైతులను ఆదుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ మాజీ జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక జనగామ నియోజకవర్గంలో చెరువులు నింపక కరువు పరిస్థితి నెలకొందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ పాలనలో సస్యశ్యామలంగా ఉన్న గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయన్నారు. 30 శాతం వరి పంటలు నాటు వేసిన రెండు మాసాల్లోనే ఎండిపోతున్నాయని అన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ ప్రభుత్వం కరువు అన్నారు. ఇప్పటికైనా గోదావరి జలాలతో చెరువులను నింపి రైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో రైతులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అభిప్రాయపడ్డారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- ఎస్సై ఊర సృజన్‌కుమార్



హెల్మెట్‌లు పంపిణీ చేస్తున్న వినయ్ స్నేహితులు

దేవరుప్పుల: ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని, తద్వారానే ప్రమాదాల నివారణ సాధ్యమని ఎస్సై ఊర సృజన్‌కుమార్ సూచించారు. ఆదివారం మండలంలోని సింగరాజుపల్లికి చెందిన పరమాత్మచారీ కుమారుడు వినయ్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ లేని కారణంగా మృతిచెందగా.. చలించిన బాల్య స్నేహితులు ఆయన జ్ఞాపకార్థం 100 హెల్మెట్లను ద్విచక్రవాహనదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేసమయంలో హెల్మెట్ వాడకపోవడం విచారకరమన్నారు. ఈ ఏడాదిలో హెల్మెట్ లేకుండా 13 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్టు వివరించారు. గ్రామంలోని బైకు ఉన్న ప్రతి వ్యక్తి హెల్మెట్ లేకుండా ప్రయాణించకూడదని తీర్మానం చేసుకున్నారు. సామాజి స్పృహతో రోడ్డు ప్రమాదాల నివారణకు యువత కృషి చేయడంపై పలువురు అభినందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, పరమాత్మచారి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేకపోతుల నరసింహ, వడ్లకొండ పద్మయ్య, మహమ్మద్ పాషా, మేకపోతుల రవి, రచ్చ ఎల్లప్ప, కానిస్టేబుల్ యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించాలి



మాట్లాడుతున్న బాలనారాయణ

స్టేషన్‌ఘన్‌పూర్: రానున్న శ్రీకృష్ణాష్టమికి విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ప్రఖండ ప్రభారీ బచ్చు బాలనారాయణ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ ప్రఖండ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. హిందూధర్మ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలన్నారు. వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కమిటీలను గ్రామాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో భజరంగ్ దళ్ జిల్లా ప్రముఖ్ గోనెల రమేష్, వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ నాయకులు సదానందచారి, శ్రీనివాస్, ఇనుగాల గణేష్‌రెడ్డి, వేణు, అనీల్, శ్రీకాంత్, శివ, విష్ణు, రణదీప్ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

- గుండెబోయిన రాజు

జఫర్‌గఢ్: నరేంద్రమోదీ సర్కారు తీసుకొచ్చిన నాలుగు లెబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు కోరారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి వారి హక్కులను కాలురాస్తుందన్నారు. కార్పొరేట్ శక్తులు, సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేట్ పరం చేస్తూ ఉద్యోగ, కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారన్నారు. ముఖ్యంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లెబర్ కోడ్స్‌ను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా జూలై 9న దేశవ్యాప్తంగా సమ్మె చేపడుతున్న సమ్మెలో కార్మికులతోపాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, వేల్పుల పెద్ద రాములు, గంగరాజు, సమ్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



ధర్మాపురంలో మాట్లాడుతున్న దయాకర్

దేవరుప్పుల : గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ విమర్శించారు. మండలంలోని ధర్మాపురంలో ఆదివారం బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించకపోవడం వల్ల అనేక నిధులు రాక గ్రామాలు అభివృద్ధికి నోచుకోకపోవడం, ఇచ్చిన హామీలు నేరవేర్చకపోవడం విచారకరమన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేపట్టిన అభివృద్ధి పనులే బీఆర్‌ఎస్ విజయానికి శ్రీరామరక్షగా నిలుస్తాయని అన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెండ్ రాంసింగ్, ఆలకుంట్ల యాదగిరి, కొడకండ్ల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్‌లు కృష్ణమూర్తి యాకయ్య, లాలు, మోర్‌సింగ్, దేవరాజు,యాకు, వీరన్న, యాకన్న పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం..



నగదును అందజేస్తున్న తిరుపతిరెడ్డి

తొర్రూరు రూరల్ : రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చెర్లపాలెంలో రైతులు వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లేందుకు రోడ్డు ఏర్పాటునకు అయ్యే డబ్బులను అన్నదాతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, తన సొంత ఖర్చులతో వారి కష్టాలను తీర్చామని చెప్పారు. నాయకులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, హనుమాండ్ల నరేందర్‌రెడ్డి, నాగిరెడ్డి, మహబూబ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.